# పెద్దదిక్కు

- గొల్లపూడి రాజ్యలక్ష్మి

...లుపు గట్టిగా బాదిన శబ్దానికి నిద్రలోంచి బద్ధకంగా కదిలి విసుగ్గా మూలిగింది ...ంతిని. మళ్లీ కళ్లు మూతలు పడబోతూంటే తలుపు దడా, దడా బాదిన శబ్దానికి ... పిలుపులు విన్పించి ఉలిక్కిపడి లేచింది. తెల్లగా తెల్లారిపోయింది. కంగారుగా ... చీర సర్దుకుని- గురకలు పెడ్తూ ఇంకా మొద్దునిద్రలో వున్న మొగుడు పెిర్రమీద ...టి వేసి- "లేవండి! ఏడు దాటుతోంది. ఇంకా పడకేంటి? ఇవాళ ఆఫీసుంది ...ాను." అని గబగబా వెళ్లి వీధి తలుపు తీసింది.

...ద్ద ఎయిర్ బ్యాగూ, మరో పెద్ద మూటా, రెండు పెద్దసైజు స్టీలు డబ్బాలతో ఎదురుగా ...ాక్షమ్మగారు నిలబడి వుంది.

...రా? రండి." అంది ఆశ్చర్యంగా.

...ంత మొద్దు నిద్రేమిటమ్మాయ్? అరగంట ... తలుపు బాదుతున్నాను. ఏడీ? ముకుం... ఇంకా నిద్రలేవలేదా?" అనడిగిందావిడ ...కి సామాను చేరవేస్తూ.

...మాక్షమ్మగారి గొంతు వినగానే ముకుందం ... వదిలిపోయింది.

...ప్పుడొచ్చావే బామ్మా?" అంటూ మొహం ...ంత చేసుకుంటూ వచ్చాడు.

...ప్పుడేరా! నువ్వు బస్సు దగ్గరకు వస్తావనుకు... ఎంతసేపు వెతికినా నువ్వు కన్పించలేదు. నా ...న్న ఈ ఇంటి చిరునామాతో ఆటో కట్టించు... వచ్చాను."

...టర్ రాసి వుండాల్సింది!" అంది సీమంతిని.

...త్తరం రాసి కిష్టిగాడి చేత డబ్బాలో వేయించానే ... కొంపతీసి అందలేదాయేం?"

...దు.. సర్లే.. పోస్టల్ డిపార్ట్‌మెంట్ వాళ్ల లీలలు ...వేగా. మనకు మనవడు పుట్టాక ఆ ఉత్తరం ...నా ఆశ్చర్యంలేదు. అది సరె. బామ్మకు కాఫీ ...దేమైనా వుందా- లేదా? రాత్రంతా ప్రయాణం ...వచ్చింది కూడాను." అన్నాడు ముకుందం.

... పాడు బస్సు కుదుపులతో ఒళ్లంతా హూనం ...పోయింది. సుబ్బరంగా వేన్నీళ్ల స్నానం ...ాలి" అన్నది హుస్సురనుకుంటూ కామా...

...ంతిని హడావుడిగా పనిలో చొరబడింది. ...ందం తీరిగ్గా బామ్మతో కబుర్లు మొదలెట్టాడు. ...ళ్లు కాయడం, కాఫీ డికాషన్ వేయడం రోజూ ...ందం డ్యూటీ. ఇవాళ ఆ పన్లు తనకు పురమా...చి తను హాయిగా కబుర్లలో పడడం చూసి వళ్లు మండుతోంది సీమంతానికి. అసలే లేటుగా లేచింది, ఓప్రక్క ఆఫీసుకు తయారవాలి. ఆపై కామాక్షమ్మగారి రాక... ఆవిడకు మడీ- ఆచారం వుందనీ, స్నానం చేసి వంట చేస్తేగాని ఆవిడకు పని కిరాదని విన్నది. ఇంకా పనిమనిషి రావాలి. ఎక్కడి పన్లు అక్కడ వున్నాయ్. కంగారుగా అటూ-ఇటూ తిరుగుతూ గిన్నెల్ని దభీమని పడేయడం, అడ్డం వచ్చిన సామాన్లని కాలితో ప్రక్కకు తన్నడం ద్వారా తన విసుగును వ్యక్తపరచసాగింది సీమంతిని. అందరి యోగక్షేమాలూ అడిగి తెలుసుకున్నాడు ముకుందం. బామ్మతో మాట్లాడుతోంటే ప్రాణం లేచి వచ్చినట్లుగా వుంది. నగర వాతావరణంలో ఒకే రకమైన దినచర్యతో- యాంత్రికంగా తయారైన అతనికి ఆవిడ్ని చూడగానే ఉత్సాహం పొంగుకురా సాగింది. తను పుట్టి, పెరిగిన వూరి విశేషాలు, స్నేహితుల గురించిన కబుర్లు.. వీటితో అతనికి కాలమే తెలియటంలేదు. అతనికి కామాక్షమ్మ దగ్గర చనువు ఎక్కువ. ఆవిడకు ముకుందమంటే ప్రత్యేకమైన వాత్సల్యం.

"మొన్న మంగళవారం తెల్లారకట్లే కల వచ్చిందిరా. నువ్వు కన్పించి 'బామ్మా! నన్ను మర్చిపోయావుటే?' అన్నావు. అంతే! నా మనసు నిలవలేదు. ఉత్తరంముక్క రాసిపడేసి మూటా-ముల్లా సర్దుకున్నాను. అన్నట్టు నీకిష్టమని చేగోడీలు చేసి తెచ్చాను. గుమ్మడి వడియాలు, అప్పడాలు, కంది గుండ పట్టుకొచ్చాను..." అన్నది కామాక్షమ్మ.

"సున్నుండలు తేలేదా?"

"అవి లేకుండానా? పిచ్చి సన్యాసి. ఈపాడు పట్నపు నీళ్లు పడక తిండికి మొహం వాచినట్లు ఎట్లా చిక్కిపోయావో. అవునూ... అమ్మాయికి వంటొచ్చా?" అనడిగింది ఆప్యాయంగా.

"ఆఁ ఏదో చేస్తుందిలే! ఏమైనా నీ తర్వాతే. కం... చ్చడి నువ్వు చేసినట్టు ఇండియా మొత్తంలో ... రికీ రాదు. నీ చేతి మజ్జిగ పులుసు... అబ్బ! ... తిండి సంగతి గుర్తుచేశావేంటి? ఇంకా పాచి ... మన్నా కడగలేదు..."

ఈ కబుర్లన్నీ విన్పిస్తూనే వున్నాయి సీమంతిని... విన్నకొద్దీ ఇంకా, ఇంకా వొళ్లు మండిపోతోంది.

'నీ చేతివంట అద్భుతం!' అంటూ తెగ పొగిడే ముకుందం ఇప్పుడిట్లా ప్లేటు ఫిరాయించడంతో 'ఈ మగవాళ్ల బుద్ధులింతే! ఛీ..' అనుకుంది కసిగా.

కామాక్షమ్మగారు లేచి కాలకృత్యాలు తీర్చుకుని- వేడినీళ్ల స్నానంచేసి, వంటికి తడిబట్ట చుట్టబెట్టుకుని- "అమ్మాయ్! తులసికోట ఎక్కడుందీ?" అనడిగింది.

"తులసికోటా? ఈ వూళ్లో గోల్కొండ కోట తప్ప మరేదీ లేదే?" అంది సీమంతిని.

"అదేంటే పిల్లా! లక్షణంగా తులసి మొక్కను నాటి రోజూ కాసిని నీళ్లుపోసి దండం పెట్టుకుంటే ఎంతో శుభం కల్గుతుంది. లక్షణమైన మొగుడు, పండంటి పిల్లలు, కలతలు లేని సంసారం అంతా ఆ తులసి తల్లి దయవుంటేనే!"

"ఓ.. తులసిమొక్కా! నర్సరీలో వుందేమో చూసి తెచ్చిపెడతానులెండి!" అంది లోలోపల విసుక్కుంటూ.

కామాక్షమ్మగారు పెరట్లోకెళ్లి సూర్య నమస్కారాలు మొదలుపెట్టారు. ప్రక్కవాటావాళ్లు, ఎదురుగా వున్న ఫ్లాట్‌లోని వాళ్లు తొంగి చూడడం గమనించి చిరాకు పడింది సీమంతిని. 'ఈ పెద్దావిడకు చాలా చాదస్తాలున్నాయి. ఇన్నాళ్లూ గుట్టుగా వున్న కాపురం.. ఈవిడ వల్ల రట్టు కాదుకదా!' అనుకుంది అసహనంగా.

"శ్రీ సూర్యనారాయణా, వేద పారాయణా, లోకరక్షామణీ.." అంటూ ఆవిడ భక్తి పారవశ్యంలో పడింది.

గబగబా బాత్‌రూంలోకి దూరి తలనిండా స్నానం చేసి తుమ్ముకుంటూ బైటకొచ్చిన సీమంతిన్ని చూసి- "తలంటుకున్నావా? అప్పుడే అయిపోయిందిటే? నన్ను పిలవకపోయావా? పులుసుపోసే దాన్ని!" అన్నది కామాక్షమ్మ.

"తలంటుకోవడం కాదండీ! మీకు మడి కదా? అందుకని స్నానం చేసి వంట చేద్దామని..."

"బాగుందేమ్మా! ఇన్నేళ్లొచ్చి- చిన్నపిల్లవు నీచేత వండించుకుని తింటానా? త్వరగా తల తుడుచుకో. తుమ్ముతున్నావ్ కూడా.. జలుబు చేస్తుందేమో! కుంపటీ, బొగ్గులూ ఎక్కడున్నాయో చెప్పు."

"అవేవీ లేవండీ!"

"ఆఁ అన్నట్టు ఇప్పుడన్నీ గ్యాస్‌పొయ్యిలేగా? అవన్నీ వూడదీసి నేను కడుక్కుంటానులే. కూరలున్నాయా? తేవాలా? ఒరేయ్ ముక్కూ! ఏం వండమంటావో చెప్పు." అంటూ హడావుడి పడసాగిందావిడ. పట్టుపంచె కట్టుకుని వంట ఇల్లంతా కలియ

తిరుగుతూ డబ్బాలన్నీ మూతలు తీసి చూస్తూ... కబుర్లు చెప్తూ- మధ్య మధ్య హరినామస్మరణ, మరి కొన్ని స్వగతాలుతో తనని శ్రోతగానే మిగిల్చిన ఆవిడ ధోరణిని వింతగా గమనించసాగింది సీమంతిని. ముకుందరావు వాళ్ల బామ్మ గురించి, తనంటే ఎంత ప్రాణం పెట్టేదీ చెప్పాడుగానీ- పెళ్లిలో తప్ప- ప్రత్యక్షంగా ఆవిడతో సన్నిహితంగా మెలిగే అవకాశం ఈ ఆర్నెల్లలో కలుగకపోవడంతో కాస్త వింతగానే తోస్తోంది.

సీమంతినికి బామ్మలూ, అమ్మమ్మలూ లేరు. తల్లీ- తండ్రీ చిన్నప్పుడే ఓ యాక్సిడెంట్‌లో పోయారు. మేనమామ పెంచి పెద్దచేసి పెళ్లిచేశాడు. అందుకే పెద్దవాళ్ల గురించీ, వాళ్ల మమకారాల గురించీ తెలియదు. పగలంతా ఇద్దరికీ ఆఫీసులు.. సాయంత్రం ఇంటికొచ్చాక కాస్సేపు కబుర్లు, ఆ తర్వాత టి.వి.తో కాలక్షేపం. ఆదివారాలు సినిమాకో, షికారుకో పోవడం.. ఈ క్రమంలో జీవితం గడిచిపోతోంది.

'అమ్మాయ్ సీమంతం! కంచాలు పెట్టుకోండి వడ్డిస్తాను... ఒరేయ్ ముకుందాయ్! నీకు కందిపచ్చడంటే ఇష్టం కదూ! రాత్రికి చేసి వుంచుతా. అన్నట్టు రుబ్బురోలు ఎక్కడుందే పిల్లా?'' అనడిగింది కామాక్షమ్మ.

"అలాంటివేం లేవండీ! మిక్సీ వుంది!" అంది సీమంతిని- కంచంలోని పదార్థాల్ని పట్టి పట్టి చూస్తూ.

"మిక్సీనా? దాంతో నాకు చేతకాదే. సుబ్బరంగా సాయంత్రం వచ్చేటప్పుడు ఒహటి కొనుక్కురండి. ఇంట్లో అది లేకపోతే నిండుదనమే లేదు...'' అన్నది కామాక్షమ్మ.

"ఓ! మామిడికాయపప్పు, కొబ్బరి-క్యాబేజీ కూర! పండుమిరప చట్నీ- వారేవా! బామ్మా! ఎన్నాళ్లయిందో ఇవితిని!'' లొట్టలు వేయసాగాడు ముకుందం- కంచంలోని పదార్థాల్ని చూసి.

"పిచ్చిసన్నాసి! తినరానాన్నా! ఇంకాస్త వడ్డిస్తా!'' అంది ప్రేమగా.

"కొబ్బరి కొలెస్టరాల్. కారం ఏసిడిటీ. ఇవి తింటే ఏమైనా వుందా?'' అంది భయంగా సీమంతిని- ముకుందంవైపు చూసి.

"ఏమంటోందిరా నీ పెళ్లాం!'' అనడిగింది అర్థంకాక కామాక్షమ్మ.

"ఇవి తింటే కడుపులో మంట, కొవ్వు పెరుగుతాయట!'' అన్నాడు వివరిస్తూ.

"హవ్వ! మరీ విడ్డూరంగా వుందే! రాళ్లు తిని హరాయించుకునే ఈ వయసులో ఈమాత్రానికే ఇన్ని భయాలా? మాకాలంలో నేతితో గారెలు చేసుకుని తినేవాళ్లం తెలుసా? ఏమైంది? సుబ్బరంగా వున్నాం. 'ఏ వయసులో ఆ ముచ్చట' అని.. తినే వయసులో తినాలమ్మా. అరె. ఏవిటీ అప్పుడే పెరుగు వేసుకున్నావ్? ఏం తిన్నావని? మరీ ఇంత పిట్టతిండా?'' ముక్కుమీద వేలేసుకుంది కామాక్షమ్మ.

'పిట్టతిండి' అంటే ఏమిటో అర్థంకాలేదు సీమంతినికి.


"ఎవరికెంత కావాలో అంతే తింటారు. బలవంతం దేనికి?'' అన్నది.

"అది కాదు బామ్మా! డైటింగ్ చేస్తోంది. ఎక్కువ తింటే ఒళ్లు వస్తుందని భయం!'' అన్నాడు ముకుందం పెరుగు జుర్రుకు తింటూ.

మొగుడివైపు ఉరిమి చూసి కంచం ఎత్తుకుని లేచింది సీమంతిని.

"ఇదెక్కడి చోద్యంరా? తింటేనే వొళ్లొస్తుందా? ఇలా కడుపు మాడ్చుకుని ఆకల్ని చంపుకుంటే రోగాలు రావూ? కనిపెంచే వయసులో కడుపు కట్టుకుంటారా? తప్పు పిల్లా. సుబ్బరంగా తినాలి. చక్కగా వొళ్లొంచి పనిచేయాలి. అదీ పద్ధతి.''

'అబ్బబ్బ... లొడ లొడ ఒకటే సొద... వచ్చిన కాస్సేపటిలో ఎన్ని నీతులో!' కుంది విసుగ్గా సీమంతిని.




★ ★ ★


రాత్రి టి.వి.లో సీరియల్ సీరియస్‌గా చూ: సీమంతిని.

వంటింట్లో పని అయ్యాక తనూ ఓ కుర్చీలో లయ్యింది కామాక్షమ్మ.

"అమ్మాయ్! ఏదైనా మంచి హరికథ వస్తుం:

## డైట్‌లో మార్పులు

స్లిమ్‌గా, ట్రిమ్‌గా లేకపోతే సినిమా రంగంలో అవకాశాలు చేజారిపోతాయి. అందుకే తమకున్న జిహ్వాచాపల్యాన్ని నిరోధించుకుని డైటింగ్ చేస్తుంటారు తారలు.



తే ఒక్కోసారి నోరూరించే వంటకాలు కనిపిం ...డు టెంప్ట్ అవ్వక తప్పదు. 'మనమేం ...లం కాదు, కందమూలాలతో జీవించడానికి' ...ోంది టాబూ. ఈమధ్య హైదరాబాద్‌లో జరి ...ూటింగ్ సందర్భంగా ఆమె తన ఆహారనియ... పక్కన పెట్టింది. ఎంచక్కా బిర్యానీతో ...నం చేసి బ్రేవ్‌మంది.

- రాజు

## శ్రీదేవి అరంగేట్రం

...ంత్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ...ర్ చిత్రంలో హీరోయిన్‌గా ప్రముఖ నటి ...జుల కుమార్తె శ్రీదేవి తెలుగులో అరంగేట్రం ...ది. ఈ చిత్రంలో ప్రభాస్ హీరోగా ...స్తున్నాడు. ఎప్పటికైనా గ్లామర్ క్వీన్‌గా పేరు ...కున్న సీనియర్ నటి శ్రీదేవి స్థాయికి ...కుంటానని అంటోంది. తెలుగుకే ప్రాధాన్యం ...ంటున్న ఈ లేత అందాల కన్యామణికి ఈ ...ం విడుదలకు ముందే ఆఫర్లు వస్తున్నాయట.

- శ్వేత

పెట్టమ్మా!'' అన్నది.

మనసులోంచి అసహనం తన్నుకొచ్చింది సీమంతినికి. తనకెంతో ఇష్టమైన డైలీ సీరియల్. 'మంచి పట్టులోవుంది. మధ్యలోవచ్చి ఈవిడ గొడవేమిటి?' అని లోలోపల విసుక్కుని పైకి-

"ఈ ఎపిసోడ్ అయ్యాక మారుస్తానులెండి.'' అన్నది.

కాస్సేపు టి.వి.ని, సీమంతిన్ని మార్చి మార్చి చూసి- "ఎందుకావిడ భోరున ఏడుస్తోంది... ఏమొచ్చింది అంత కష్టం?'' అనడిగింది.

"అత్తగారు ఇంట్లోంచి గెంటిందని!''

"ఏమొచ్చింది దానికి మాయరోగం?''

"దేనికి?''

"అదే... ఆ అత్తరాకాసికి.''

'ఇప్పుడీ సీరియల్ మొత్తం కథ ఈవిడకు చెప్పాలా? బాబోయ్... దీనికంటే ఛానల్ మార్చటమే బెటర్.' అనుకుంటూ ఛానల్ మార్చింది. అందులో పిచ్చిపట్టినట్టు ఊగుతూ డాన్స్ చేస్తున్నారిద్దరు యాంకర్లు.

"అయ్యో... అయ్యో.. ఇదేం విపరీతమే! ఎందుకట్లా గెంతుతున్నారు? ఏం కుట్టింది వాళ్లని?'' అనడిగింది కామాక్షమ్మ. ఆవిడ మాటలకు నవ్వాలో- ఏడవాలో అర్థంకాలేదు.

"అది ఆడపిల్లా? అవ్వ! సిగ్గూ-లజ్జా వదిలేసి ఏం విరగబాటు! ఛండాలంగా వుంది... స్టేషన్ మార్చమ్మా!'' అంది వాంతి వస్తున్నట్టు ముఖంపెట్టి.

'ఇదెక్కడి గోలరా బాబూ!' అనుకుంటూ మరో ఛానల్ పెట్టింది. అక్కడ అన్నమాచార్య కీర్తనలు శ్రావ్యంగా పాడుతోంది ఓ గాయని.

"ఆహా ఎంత కమ్మగా పాడుతోంది! నా ఆయుష్షు కూడా పోసుకుని బ్రతుకమ్మా.'' అంటూ దీవెనలందించింది. సీమంతిని లేచింది.

"లేస్తావేం? కూర్చో.. నువ్వు కూడా విను!'' అన్నదావిడ.

"మీరు చూడండి! నాకు నిద్దరొస్తోంది!'' అన్నది తన గదిలోకిపోతూ.

"ఇదెట్లా ఆపాలో నాకు తెలీదే అమ్మాయ్. ఈ కచేరీ అయ్యాక ఆపిపోదువులే.. కూర్చో.. అన్నట్టు ముకుందాయ్ అప్పుడే పడుకున్నాడా? వాడు చిన్నప్పట్నించీ అంతే. గొంతులో ముద్ద దిగగానే మంచమెక్కుతాడు. నిద్రకు ఆగలేడు వెర్రిసన్నాసి.''

సీమంతిని మింగాలేక-కక్కాలేక ఇరుక్కుపోయినట్లు కూర్చుండిపోయింది. కామాక్షమ్మతోపాటు కార్యక్రమం మొత్తం చచ్చినట్టు చూసింది.

"మహానుభావుడు ఆ అన్నమయ్య! ఎంత గొప్పగా రాశాడు! అంత భక్తి కుదరాలంటే ఎన్ని జన్మలెత్తాలో...'' అంటూ కార్యక్రమం పాడుతుంటే తన్మయురాలై చూసింది కామాక్షమ్మ.

టి.వి. ఆపగానే- "వెళ్లి పడుకోవమ్మా! మళ్లీ ప్రొద్దున్నే లేచి ఆఫీసుకెళ్లాలిగా! అయినా... సుఖంగా తిని హాయిగా ఇంట్లో పడుండక ఎందుకొచ్చిన ఉద్యోగాలు! మగాడు సంపాదించేది చాలదూ! ఇంట్లో- ఆఫీసులో రెండుచోట్లా కష్టపడుతూ- ఎందుకంత రొష్టు? ఏమిటో... నేను చాదస్తంగా అంటున్నానని అనుకోకమ్మా సీమంతం! రేపు పిల్లా-జెల్లా పుడితే ఎంత కష్టమో ఆలోచించు.'' అన్నదావిడ.

"చాలా పొద్దుపోయింది మామ్మగారూ! పడుకోండి!'' అంటూ ఆవిడ ప్రశ్నకు అదే జవాబన్నట్లు మరో మాటకు సందివ్వకుండా తన గదిలోకెళ్లిపోయింది.

"ఏమిటివ్వాళ అప్పుడే వచ్చేశావ్? నీ పడకటైం పదకొండుగదా?'' అని అడిగాడు ముకుందం.

"ఏం లేదు!'' అంది ముభావంగా సీమంతిని.

"ఏం లేదంటే ఏదో వుందన్నమాటే! ఏమిటి సంగతి?''

"ఏం లేదని చెప్పాగా!'' అంది విసుగ్గా.

"వంట్లో బావుందా!''

"వంట్లో బాగానేవుంది. ఇంట్లోనే..''

"ఇంట్లోనా? ఇంటికేమైంది?''

"ఏమౌతుంది? వచ్చిందిగా మీ బా..మ్మ! ఆవిడ చాదస్తం కాదుగానీ నా ప్రాణాలు తీస్తోంది. అబ్బబ్బ... అదెక్కడి నీతులు... ఎన్ని సలహాలు! ప్రతిదాన్లోనూ వేలు పెడుతుంది.''

"చాదస్తం అని నువ్వే అన్నావ్‌గా! ఆవిడ వున్నన్ని రోజులు కాస్త సర్దుకుపో!'' అని ఆవులించి ప్రక్కకు తిరిగి పడుకున్నాడు. ముకుందాన్ని చూస్తే ఒళ్లు మండిపోయింది. 'ఛ..ఛ.. భార్య మనసుని కాస్తయినా అర్థం చేసుకోడేం!' అనుకుంది. ముకుందం మరో అయిదు నిమిషాల్లో గుర్రుపెడుతూ నిద్రపోయినా- సీమంతిని చాలాసేపు ఏదో అసౌకర్యంగా ఫీలవుతూ ఆలస్యంగా నిద్రపోయింది.


గాఢనిద్రలో ఏదో కమ్మని కలకంటున్న సీమంతిన్ని ఎవరో బలవంతంగా లేపినట్టు హఠాత్తుగా మెలకువ వచ్చింది.

హాల్లో పడుకున్న కామాక్షమ్మగారు భక్తిపారవశ్యంతో పెద్దగా మేలుకొలుపుల పాటలు పాడుతున్నారు. తన నిద్రాభంగానికి కారణం ఆవిడని అర్థమై ఒక్కసారిగా చెప్పలేనంత ఆగ్రహం కల్గింది.

'ఇంత ఉదయాన్నే ఏమిటీ గోల? భగవంతుడా! ఈవిడ్ని ఎన్నాళ్లు భరించాలో!' అనుకుంది నిస్సహాయంగా. ఇంక నిద్రపట్టలేదు.

'తొందరగా తెమిలి ఈ కొంపలోంచి బైటపడితే మనశ్శాంతి!' అనుకుంటూ లేచింది.

డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని బ్రెడ్ మీద జామ్



# చీమలకోసం...

మనుషుల కోసం శరణాలయాలు ఏర్పాటు చేయడానికే బోలెడంత
ందులు ఎదురవుతుంటే ఇరాన్‌లోని షహరద్
ప్రాంతంలో ఖాసిమ్‌ఖాన్ అనే అతి జాలిగల
విశ్వాసంగల ధనికుడు తను చనిపోయిన
్రత తన ఇంటిని చీమలకు శరణాలయంగా
్టు చేయాలని విల్లు రాసి చనిపోవటంతో
ున కోరిక ప్రకారం ఆయన ఇంటిని చీమల
ాలయంగా మార్చి వాటికి తగిన సౌకర్యాలను
ర్చే బాధ్యతను ఒక మత సంస్థ తలకెత్తుకు
ది.

# చెట్టుపైన డ్యాన్స్

యాలోని ఒక గ్రామంలో ప్రతి ఏటా నిర్వ
ించే ఒక పండగ రోజున గ్రామస్థులందరూ ఒక
ోవృక్షం మీద కట్టిన పెద్ద మంచె మీదకు చేరి
ాడ డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తుంటారు. ఎంత
న్నులు చేసినా ఆ మహావృక్షం పైని మహామంచె
్కచెదరకుండా వుండటం ఆశ్చర్యం.

# పాములతో జీవనం

య్‌లాండ్‌కి చెందిన బూనరుయమ్ అనే వ్యక్తి
ములతో సహజీవనం చేస్తుంటాడు. పాముల
ే ఆడుకుంటాడు. వాటితోనే ఎక్కువకాలం
ఫుతాడు. 37 సంవత్సరాలు గల ఇతను
మధ్య అత్యంత విషపూరితమైన 102
బాలు, మరో 50 విషపూరితమైన పాముల
ధ్య హాయిగా నిద్రించడం గొప్ప విశేషం.
ుతే చాలాసార్లు అతన్ని పాములు కాటు
ుటం కూడా జరిగింది. అయినా అతనికేమీ
ోవడం విచిత్రం.

- పి.వి.రమణకుమార్




అన్నాడు నిస్సహాయంగా ముకుందం.

★ ★ ★

"ఇదేమిటే పిల్లా! ఇంత పొద్దున్నే లేచి వంటపని మొదలెట్టావ్? నేను చేస్తాగా!" అన్నది కామాక్షమ్మ.

"ఫర్వాలేదు. ఇక్కడికొచ్చినా మీకు సుఖంలేదని మీ మనవడు తెగబాధపడిపోతున్నారు. మీరు హాయిగా కూర్చోండి." అంది సీమంతిని.

"వాడి మొహం.. వాడిమాటలకేంలే.. వుండు.. నేను చూస్తానాపని. వూరికే కూర్చుంటే నాకేంతోస్తుంది?"

"ఒద్దులెండి. మీరు స్నానం చేసి జపం చేసుకోండి." అంటూ ఆవిడ్ని వంటగదిలోకి రానివ్వలేదు. వంటేకాదు... ఏ పనికీ సందివ్వలేదు. సీమంతిని ధోరణికి కాస్త చిన్నబోయింది కామాక్షమ్మ.

ఆఫీసుకెళ్తూ ముఖ్యమైన సరుకులన్నీ అల్మారాలో పెట్టి తాళం వేసింది. టి.వి. ప్లగ్ తీసి కేబుల్ కనెక్షన్ పీకేసింది. ఇల్లంతా ఒకసారి పరికించి తృప్తిపడి ఆఫీసుకెళ్లింది సీమంతిని.

తిరిగి సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చేసరికి- కామాక్షమ్మగారు కాళ్లూ-చేతులూ కట్టిపడేసిన దానిలా దిగాలుగా కూర్చునివుంది.

"అలావున్నావేంబామ్మా!" అడిగాడు ముకుందం.

"రాత్రికి మనవూరి బస్సుందా? వుంటే నన్ను ఎక్కించు!" అన్నది.

"రాత్రికా? ఇంత తొందరగానా?"

"ఏవిటో... అక్కడ మీ బాబాయ్ ఎట్లావున్నాడో! పిచ్చిసన్నాసి.. నేను వండి పెడితేగానీ ముద్దవత్తడు!"

"అన్నం అంతా అలానే వుంది! భోంచేయలేదా బామ్మగారూ?" అని అడిగింది సీమంతిని.

"లేదమ్మా! ఇవాళ ఏకాదశి. ఉపవాసం." అన్నది పైకి, లోపల 'ఏం తింటాను? నా బొంద. అన్నింట్లోనూ మసాలాలు తగలేశావ్‌గా!' అనుకుంది.

ముకుందం ఎంత నచ్చజెప్పినా పట్టువిడవలేదావిడ. ఆఖరికి ఆ మర్నాడు బస్సెక్కించాడు. ఇల్లంతా వెలాతెలాబోయి ఎంతో వెలితిగా అన్పించిందతనికి. 'పాపం బామ్మ! మనవడు.. మనవడు అంటూ ఏదో చేయాలని, పెట్టాలని తాపత్రయం తప్ప- ఈకాలపు పిల్లల మనస్తత్వాలు ఎంత ఇరుకో తెలీదు!' అనుకుని నిట్టూర్చాడు.

★ ★ ★

రెండ్రోజుల నుంచీ అస్సలు ఓపిక ఉండటంలేదు సీమంతినికి. ఏది తిన్నా వెంటనే వాంతి అవుతోంది. విపరీతమైన నీరసం. మంచానికి బల్లిలా అంటిపెట్టుకుని పడుకుని- 'ఈ ... అంతా ఏవిట్రా బాబూ' అని చిరాకుపడిపో... ముకుందం భార్యకోసం అలవాటులేని ... కష్టం మీద చేసినా సీమంతినికి తృప్తిగా ... లేదు.

"ఇప్పుడేం చేద్దాం!" అన్నాడు దిగులుగా.

"ఇంకా చేసేదేముంది? మీమూలన్నేగా ... హాయిగా వుండేదాన్ని. పిల్లలో అంటూ నన్ను ... చారు. ఇప్పుడు చూడండి!" అంది నిష్ఠూరంగా.

"కొద్దిరోజులు ఇలాగే వుంటుంది.. ఆ తర్వా... సర్దుకుంటుందని డాక్టర్ చెప్పిందిగా."

"ఈలోగా నేను బ్రతికివుండాలిగా?" అంది కా... కోపంగా.

"ఛ.. అవేం మాటలు సీమా!" అంటూ తెగ బా... పడిపోయాడు.

"మరి? మీకేమో వండి పెట్టటం రాదు. నాకేమో ఆ హోటల్ భోజనం తల్చుకుంటేనే వాంతి వస్తోంది. సరె.. అదలా వుంచండి.. నాకోసం ఎన్నాళ్లని లీవ్ పెడ్తారు?"

"నీకంటే నాకు ఆఫీసు ఎక్కువేంకాదు. పోనీ ప్రక్క ఫ్లాట్‌లోని పార్వతమ్మగార్ని సహాయం అడగనా?"

"ఎవర్నీ అడగక్కర్లేదు.. నన్నిలా వంటరిగా పడుకోనీయండి!" అంటూ మొహం తిప్పుకుంది నీరసంగా. ఏం చెయ్యాలో తెలీనివాడిలా దిగాలు పడిపోయాడు ముకుందం.

నాలుగురోజులు గడిచినా పరిస్థితిలో మార్పేం లేదు. ఎంతో కష్టపడి పెళ్లాంకిష్టమైనవి చేసినా సీమంతినికి రుచించడంలేదు. నాలుక చవి చచ్చి ఏవేవో తినాలన్న కోరికలొస్తున్నాయ్- సీమంతినికి.

నిమ్మకాయ, మామిడికాయ ఊరగాయలు కావాలనిపిస్తున్నాయ్. కామాక్షమ్మ వూరికెళ్లిపోగానే- ఆవిడ తెచ్చిన పచ్చళ్లన్నీ పనిమనిషికి ఇచ్చి ఆవిడపై తనకున్న వ్యతిరేక భావాన్ని శాంతపరుచుకుంది. ఇప్పుడు అన్పిస్తోంది- వుంచుకుంటే బావుండేదని. బామ్మగారు చేసిన తొక్కుడు లడ్లు, అరిసెలు గుర్తొచ్చి- 'ఎంతైనా వంటల విషయంలో బామ్మగారు గ్రేట్!' అనుకుంది.

తన ప్రవర్తనకి సిగ్గు కలిగింది. ఆవిడ పొడెగిట్టనట్లుగా ఎంత ఘోరంగా ప్రవర్తించిందో తెలుసుకుని పశ్చాత్తాపంతో కుమిలిపోయింది.

మరో నాలుగురోజుల తర్వాత బాత్‌రూంకెళ్లాలని లేచి కళ్లు తిరిగి పడిపోయింది సీమంతిని. ముకుందం కంగారుగా హాస్పటల్‌కి తీసుకెళ్లాడు. రెండ్రోజుల తర్వాత తిరిగి ఇంటికొచ్చిన సీమంతినికి ఇంట్లో ఎదురుగా కామాక్షమ్మగారు కన్పించారు. ఆవిడ్ని చూడగానే ఏదో ఆత్మీయతాభావం పొంగి- "ఎప్పుడొచ్చారు?" అనడిగింది ఎంతో బలం వచ్చినట్లయి.

ఆవిడ దగ్గరకు తీసుకుని- "పిచ్చిపిల్లా! ఎంత చిక్కిపోయావో చూడు. నేను వచ్చేశాగా! బెంగ పడకు." అంది తల నిమురుతూ.

★